“ఓక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాడు: “ఇస్లాంలో ఏ విషయం అన్నింటి కంటే ఉత్తమమైనది?” దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “(ఆకలిగొన్న వారికి) అన్నం తినిపించడం, ‘సలాం’ చేయడం, నీకు పరిచయం ఉన్న వారికీ, మరియు నీకు పరిచయం లేని వారికీ కూడా”

అబ్దుల్లాహ్ ఇబ్న్ అమ్ర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : “ఓక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఇలా ప్రశ్నించాడు: “ఇస్లాంలో ఏ విషయం అన్నింటి కంటే ఉత్తమమైనది?” దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “(ఆకలిగొన్న వారికి) అన్నం తినిపించడం, ‘సలాం’ చేయడం, నీకు పరిచయం ఉన్న వారికీ, మరియు నీకు పరిచయం లేని వారికీ కూడా”.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడగడం జరిగింది – ఇస్లాంలో ఏ విషయం అన్నింటి కంటే ఉత్తమమైనది? దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు విషయాలను ప్రస్తావించారు: మొదటిది: పేదలకు తరచుగా అన్నం పెట్టడం, ఇందులో స్వచ్ఛంద సేవ, బహుమతులు, ఆతిథ్యం ఇవ్వడం మరియు విందు భోజనాలు ఏర్పాటు చేయడం ఉన్నాయి. ఇతరులకు ఆహారం ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనం కరువు, ధరల పెరుగుదల కాలంలో మరింత స్పష్టమవుతుంది. రెండవది: ప్రతి ముస్లిం కి ‘సలాం’ చేయడం, వారు నీకు పరిచయం ఉన్నవారైనా, పరిచయం లేని వారైనా సరే.

https://sunnah.global/hadeeth/te/show/5808